మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
సోమవారం , 26, అక్టోబర్, 2026
తెలుగు డైలీ
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
5 PM
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

# తుమ్మిడిహెట్టిపై చర్చలు ప్రారంభం

## - ఫడణవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి బృందం భేటీ

- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ముంబయిలో చర్చలు జరుగుతున్నాయి.
- 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి అంగీకారం తెలపాలని సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రను కోరనున్నారు.

అలా అయితే తగినంత నీరు తీసుకునే అవకాశంలేదు



**హైదరాబాద్, అక్టోబర్ 26:** తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశంపై ముంబయి వేదికగా తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశమయ్యారు. సహ్యాద్రి స్టేట్ గెస్ట్?హౌస్?లో మహారాష్ట్ర సీఎం దేవంద్ర ఫడణవీస్?తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం భేటీ అయ్యింది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు, ఇంజినీర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.తుమ్మడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణం అంశంపై భేటీలో విస్తృతమైన చర్చలు జరుగుతున్నాయి. 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి అంగీకారం తెలపాలని మహారాష్ట్రను రాష్ట్ర బృందం కోరింది. నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సమావేశంలో పవర్? పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రాజెక్టు గురించి కూలంకుషంగా వివరించారు.తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో బ్యారేజీ ఆవశ్యకతను ఆయన పూర్తిగా వివరించారు. గతంలో 148 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి ఒప్పందం కుదిరినా, ఆ నిర్ణయంతో తగినంత నీరు తీసుకునే అవకాశం లేదని అన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికే ప్రాణహిత నది గుండా ప్రవహించే జలాలు చాలా కీలకమని, ఆనకట్ట నిర్మాణానికి తగిన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. 152 మీటర్ల ఎత్తుతో నిర్మించినా కూడా మహారాష్ట్రకు ముంపు సమస్య లేదని, కేవలం 2300 ఎకరాల భూమి మాత్రమే కొంత ముంపునకు గురవుతుందని తెలిపారు. 2 మీటర్లు తగ్గించి అంటే 150 మీటర్ల ఎత్తుతో నిర్మిస్తే ముంపు 1000 ఎకరాలలోపే ఉంటుందని వివరించారు. ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అన్ని అంశాలు వ్యాప్కోస్, సీడబ్ల్యూపీఆర్ఎస్ అధ్యయనాలు, ప్రీ ఫీజబిలిటీ నివేదిక సహా ఇతరత్ర వివరాలను తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి ం తెలపాలని రాష్ట్ర ప్రభుత్వం తరఫున మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడణవీస్?కు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ముందు ఇద్దరు ముఖ్యమంత్రులు విడిగా భేటీ అయ్యారు.

### హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పబ్‌లపై

# పోలీసుల నిఘా




**హైదరాబాద్, అక్టోబర్ 26:** జూబ్లీహిల్స్ పబ్‌లపై హైదరాబాద్ పోలీసులు నిఘా పెంచారు. డేటింగ్ యాప్‌ల పేరుతో హనీట్రాప్‌లు, భారీ బిల్లుల వసూళ్లపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఐదు నెలల్లో 70 మందికిపైగా బాధితులు.. రూ.35 లక్షలకు పైగా నష్టం జరిగినట్లు సమాచారం. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 70కి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు. వీటిలో 33 ఫిర్యాదులు హైదరాబాద్ నుంచి.. మిగిలినవి ఇతర పోలీస్ కమిషనరేట్ల పరిధి నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. డేటింగ్ యాప్‌ల ద్వారా పరిచయమైన మహిళలతో పబ్‌లు, రెస్టారెంట్లకు వెళ్లి భారీ బిల్లులు చెల్లించి మోసపోయినట్లు ఫిర్యాదులు అందినట్లు పోలీసులు చెబుతున్నారు.డేటింగ్ యాప్‌లో పరిచయమైన మహిళతో రెస్టారెంట్‌కు వెళ్లిన శేఖర్‌కు రూ.28 వేల బిల్లు వేసినట్లు సమాచారం. ఈ క్రమంలో అధిక బిల్లులు వసూలు చేస్తున్న పబ్‌లపై చర్యలు తీసుకునేం దుకు పోలీసులు సిద్ధమయ్యారు. మైనర్లకు మద్యం సరఫరా చేస్తున్న పబ్‌లపైనా కఠిన చం ్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. హనీట్రాప్ ఫిర్యాదులపై సైబర్ క్రైమ్ పోలీసులు, షీ టీమ్స్ ప్రత్యేకంగా దర్యాప్తు చేయనున్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (ు+జూదీ), హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఆధారాలను సేకరించే పనిలో ఉన్నారు. మోసం, అక్రమ వసూళ్లు లేదా ఇతర నేరాలు జరిగాయా అనే కోణంలో విచారణ చేపట్టారు. ు, పెద్ద శబ్దాలతో మ్యూజిక్, రోడ్లపై గొడవలపైనా పోలీసులు నిఘా పెట్టారు.జూబ్లీహిల్స్‌లో 33కు పైగా పబ్‌లు నిర్వహణలో ఉన్నట్లు సమాచారం.

### తెలంగాణ నా గోత్రం...

# సిరిసిల్ల కులం

**రాజన్న సిరిసిల్ల:** తెలంగాణ తన గోత్రమని, సిరిసిల్ల నా కులమని, రాజకీయ భిక్ష పెట్టిన సిరిసిల్ల ప్రజలను ఏనాటికి మరువబోనని, మీరిచ్చిన ఆశీర్వాదం.. కేసీఆర్ ప్రోత్సాహంతోనే ఇంతదాక వచ్చానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ భావోద్వేగానికి లోనయ్యారు. మంచిచేయడం తప్పా ఎవరికీ హాని తలపెట్టడం తనకు తెలియదని చెప్పారు.రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిగా కేసీఆర్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఐదువందల ఏళ్లయినా ఆయనను ఎవరూ మరిచిపోరని పేర్కొన్నారు. ఆయన కొడుకుగా ఎంతో గర్వపడుతున్నా నని స్పష్టంచేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతల్లో మునిగితేలుతూ సిరిసిల్లకు రావడం కొంత మేర తగ్గిందని, నియోజకవర్గ ప్రజలు పెద్దమనుసుతో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో గంభీరావుపేట మండలం శ్రీగాధ గ్రామస్తులు కేటీఆర్ను కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీగాధ వాసులతో ఉన్న అనుబంధాన్ని నెమరేసుకున్నారు. మీ అవతలివైపు మా నానమ్మ ఊరు పోచంపల్లి ఉండేదని, ఎగువ మానేరులో మునిగి పోయిందని గుర్తుచేసుకున్నారు. ఇప్పటికీ శ్రీగాధలో మా ఇంటిపేరు కలిగిన వారు ఉన్నారని చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యక్రమాలతో కొంత బిజీగా ఉండి సిరిసిల్లకు రాలేక పోతున్నానని చెప్పారు. కానీ తనకు అవకాశం ఉన్నప్పుడు సిరిసిల్లకు



చేయా ల్సిన అభివృద్ధిని చేశానని పేర్కొన్నారు. బీబీపేట నుంచి మీ ఊరికి రోడ్డు వేసిన విషయాన్ని ప్రస్తావించారు. మండుటెండల్లోనూ ఎగువమానేరును మత్తడి దూకించామని పేర్కొన్నారు. 'అధికారంలో ఉన్నప్పుడు మిమ్మల్ని తాను కాపా డానని.. ఇప్పుడు నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపై ఉన్నదని పునరుద్ఘాటించారు. 2029లో కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత సిరిసిల్లను రాష్ట్రం లోనే నంబర్ వన్గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు.

### హైవేపై ఢీకొన్న కాన్వాయ్‌లోని వాహనాలు-

# రాహుల్ గాంధీకి తప్పిన పెను ప్రమాదం

**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉత్తర్?ప్రదేశ్‌లో త్రుటిలో ప్రమాదం తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై సోమవారం ఉదయం ఈ ఘటన జరిగింది. రాహుల్ గాంధీ సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనానికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పరువునష్టం కేసులో కోర్టుకు హాజరయ్యేందుకు రాహుల్ గాంధీ సోమవారం ఉదయం లఖ్?నవూ విమానా శ్రయానికి చేరుకున్నారు. అక్కడ కాంగ్రెస్ నేతలు, కార్య కర్తలు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గంలో సుల్తాన్‌పూర్‌కు బయల్దేరారు. ఈ ప్రయాణంలో పూర్వాంచల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఆయన కాన్వాయ్‌లోని వాహనాలు ప్రమాదానికి గురయ్యాయి.




పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఉదయం సుమారు 10.15 గంటల సమయంలో కాన్వాయ్‌లో ముందు వెళు న్న ఓ ప్రైవేటు వాహనం అకస్మాత్తుగా బ్రేకులు వేసింది. దీంతో వెనుక వస్తున్న వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి.ఈ ఘటనలో కాన్వాయ్‌లోని కొన్ని కార్లు ప్రమాదానికి గురయ్యాయి. చివర్లో ఉన్న వాహనాలతో పాటు ఓ అంబులెన్స్ కూడా ఢీకొన్నట్లు సమాచారం. ఈ వాహనాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు, భద్రతా సిబ్బంది ఉన్నారు. కొందరికి స్వల్ప గాయాలైనట్లు సమాచారం. అయితే, పెద్దగా గాయాలైనట్లు సమాచారం లేదని పోలీసులు తెలిపారు. కాన్వాయ్‌లోని కొన్ని వాహనాలు మధ్యలో వచ్చి చేరాయని, వాటిలో పొరుగున ఉన్న అమేథీ జిల్లాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని పోలీసులు వెల్లడించారు. ప్రమాదం జరిగిన వెంటనే పరిస్థితిని పరిశీలించారు. రాహుల్ గాంధీ సురక్షితంగా ఉండటంతో ఆయన ప్రయాణాన్ని కొనసాగించారు. ఉదయం సుమారు 11.15 గంటలకు సుల్తాన్‌పూర్ కోర్టుకు చేరుకున్నారు.ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, ఆయన సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవడంతో ఆందోళన తొలగింది. కాన్వాయ్‌లో వాహనాలు ఢీకొన్న ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

### రాష్ట్రంలో కరువు రావాలని కోరుకుంటున్న

# బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్, అక్టోబర్ 26:** రాజకీయం చేయాలనే ఆలోచనే తప్పా ప్రజలపై బీఆర్ఎస్ పార్టీ నేతలకు ప్రేమ లేదని భువనగిరి ఎంపీ, కాంగ్రెస్ పార్టీ నేత చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణలో కరువు రావాలని ఆ పార్టీ నేతలు కోరుకుంటున్నారని విమర్శించారు. అందుకోసం అబద్ధాలను వారు ప్రచారం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిమాక్ లేని దివానా మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్త చేశారుగడ్డం పెంచి పెద్ద మనిషి అయ్యానని ఆయన అనుకుంటున్నారంటూ వ్యంగ్యంగా అన్నారు. మేడిగడ్డలో నీటిని నిల్వ చేసే పరిస్థితి లేదని పెదవి విరిచారు. ఎల్ నినో నేపథ్యంలో అక్టోబర్ 28వ తేదీన రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై అఖిలపక్ష




సమావేశం నిర్వహిస్తామ ని పేర్కొన్నారు. అందరి ఆలోచనల మేరకు నిర్ణయాం తీసుకుంటామని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# ఆదుకుంటారని వస్తే అవకాశంగా తీసుకుంటున్నారు!




**- స్టేషన్‌కు వచ్చే మహిళలతో వివాహేతర బంధాలు**

**హైదరాబాద్:** రాజధాని నగరంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఓ ఇన్‌స్పెక్టర్ హద్దులు దాటాడు. ఫిర్యాదు చేసేందుకు ఠాణాకు వచ్చిన ఓ మహిళా బాధితురాలి బలహీనతను ఆస రాగా చేసుకొని దగ్గరయ్యాడు. మాయమాటలు చెప్పి ఆమెను లోబర్చుకున్నాడు. బాధితురాలి తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. సదరు ఇన్‌స్పెక్టర్‌కు స్వలింగ సంప ర్కులతోనూ సంబంధాలు ఉన్నట్లు తేలడంతో సస్పెండ్ చేశారు.నగరంలోనే మరో ఇన్‌స్పెక్టర్ కూడా ఫిర్యాదు కోసం వచ్చిన మహిళ ఫోన్ నంబర్‌ను సేకరించి, ఆమెతో ఛాటింగ్ చేశాడు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో ఇతనిపైనా అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఇలా పలువురు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైల ప్రవర్తన సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. కొందరు అప్రమత్తమై, తమ ప్రవర్తనను సరిది ద్దుకుంటామని, మరో అవకాశం ఇవ్వాలని మొరపెట్టుకుంటున్నట్లు సైబరాబాద్‌కు చెందిన ఒక పోలీస్ ఉన్నతాధికారి తెలిపారు.రాజధానిలో కొందరు పోలీసు అధికా రులు, సిబ్బంది వైఖరి పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తోంది. పలువురు సిబ్బంది స్టేషన్‌కు వచ్చే మహిళా బాధితుల నిస్సహాయతను ఆసరాగా చేసుకొని అవకాశంగా మార్చుకుం టున్నారు. ఆదుకుంటామని నమ్మించి, మాయ మాటలతో లోబర్చుకుంటున్నారు. సోషల్ మీడియాలో అమ్మాయిల ఫొటోలను ఉపయోగించి హనీ ట్రాప్‌నకు పాల్పడిన పవన్ కుమార్ అనే వ్యక్తి బాధితుల్లో 12 మంది ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు అడిషనల్ డీసీపీలు ఉండటం గమనార్హం.

### కాకినాడకు 'అర్నబ్'

# తుఫాన్ ముప్పు..



**కాకినాడ జిల్లా, అక్టోబర్ 26:** ఏపీకి 'అర్నబ్' తుఫాన్ ముప్పు పొంచింది. రేపు రాత్రికి అతి తీవ్ర తుఫాన్‌గా మారనున్న తుఫాన్.. ఎల్లుండి బాపట్ల - విశాఖ మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.హరిందర ప్రసాద్ మాట్లాడుతూ.. అర్నబ్ తుఫాన్ కాకినాడను తాకే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశారు. తీవ్ర తుఫాన్‌గా మారే అవకాశం ఉందని.. దీనిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. 6 తుఫాన్ కేంద్రాలు ఉన్నాయని.. రేపు ఉదయానికి సైక్లోన్ సెల్టర్స్‌కు తీర ప్రాంత ప్రజలను తరలించనున్నట్లు చెప్పారు. మత్స్యకారులను కూడా అప్రమత్తం చేశామన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

●ఓటరు నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి







**అగ్రంపహాడ్:** వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, కాంగ్రెస్ అభ్యర్థి రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులంతా సమష్టిగా కృషి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియలో చురుగ్గా పాల్గొని, పరకాల నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీ సాధించేలా పనిచేయాలని సూచించారు. ఆత్మకూరు మండలం అగ్రంపహాడ్‌లోని శ్రీ సమ్మక్క--సారలమ్మ గద్దెల సమీపంలోని జీఎస్ఆర్ గార్డెన్‌లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, హనుమకొండ, వరంగల్ జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి, ఎండీ ఆయూబ్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు కక్కిరేణి శ్రీనివాస్‌తో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యావంతుల సంక్షేమం కోసం తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న ఉద్యోగ నియామకాలపై పట్టభద్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలని కార్యకర్తలకు సూచించారు. సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారంకాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహాలక్ష్మి పథకం, సన్న బియ్యం పంపిణీ తదితర సంక్షేమ కార్యక్రమాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలని రేవూరి పిలుపునిచ్చారు. పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని, పట్టభద్రుల ఓటరు నమోదు కోసం మండలాల వారీగా హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్టీ కమిటీల బలోపేతంపై దృష్టిగ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ఫ్రంట్ ఆర్గనైజేషన్ కమిటీలను త్వరలో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంతో తలెత్తే పరిణామాలు, వాటిని ఎదుర్కొనేందుకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితాల నుంచి అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపును వ్యతిరేకిస్తూ నవంబర్ 1న తెలంగాణ కాంగ్రెస్ చేపట్టనున్న చలో ఢిల్లీ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలో విజయం సాధించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని రేవూరి ప్రకాశ్ రెడ్డి స్పష్టం చేశారు.

# దుబ్బతండా విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

## గ్రామ సర్పంచ్ పాల్తీయా రమేష్





**మద్దూరు అక్టోబర్26, ప్రజా వాణి,** మండలంలోని దుబ్బ తండ గ్రామపంచాయతీలో కరెంటు మిడిల్ పోల్స్ మరియు ఇండ్ల మీది నుండి పోతున్న పోల్స్ సిఫ్టింగ్ సమస్యలు తీర్చడానికి సర్పంచ్ పాల్థియా రమేష్ ఆధ్వర్యంలో ఏఈ రాజు లైన్ మెన్ తిరుపతినీ పంపించి సమస్యలను గుర్తించి పరిష్కరించినట్లు స్థానిక వార్డ్ మెంబర్లు, ప్రజలు వారి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సమస్యలు అతి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# రైతులు నీటి లభ్యతను బట్టి ఆరుతడి పంటల సాగుపై మొగ్గు చూపాలి

## బెజ్జంకి మండల వ్యవసాయ అధికారి సంతోష్ సూచన



**బెజ్జంకి, అక్టోబర్ 26 (ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల రైతులు యాసంగి పంటల సాగులో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుపై మొగ్గు చూపాలని మండల వ్యవసాయ అధికారి సంతోష్ సూచించారు. రానున్న వేసవిలో ఎల్‌నినో ప్రభావం, ఉష్ణోగ్రతల పెరుగుదలతో నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉన్నందున నీటి వినియోగం అధికంగా ఉండే వరి, మొక్కజొన్న పంటల సాగుపై రైతులు పునరాలోచించాలని కోరారు. ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల భూగర్భ జలాల మట్టాలు తగ్గి బోర్లలో నీటి లభ్యత తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు తగ్గితే సాగునీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. జలాశయాల్లో నీరు తగ్గడం వల్ల జలవిద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం పడే అవకాశం ఉండటంతో బోర్ల ద్వారా పంటలకు నీరు అందించడం కష్టమవుతుందని వివరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు తమ వద్ద అందుబాటులో ఉన్న నీటి వనరులను అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని ఏవో సంతోష్ సూచించారు. వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు తీసుకుంటూ నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, తద్వారా యాసంగి సాగులో ఎదురయ్యే నష్టాలను తగ్గించుకోవాలని రైతులకు సూచించారు.

# భూపతిపేట రైతు వేదికలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమం

## మహబూబాబాద్ జిల్లా సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస్



**గూడూరు మండల ప్రతినిధి:- అక్టోబర్ 26. (మన సమగ్ర ప్రజావాణి):-** మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని భూపతి పేట రైతుల్లో పంటల వైవిధ్యీకరణ, ఎల్‌నినో ప్రభావాలు, పంట అవశేషాల దహనం వల్ల కలిగే నష్టాలు, సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతుల పై అవగాహన కల్పించేందుకు భూపతిపేట రైతు వేదికలో "ఖేత్ బచావో అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే వర్షాభావ పరిస్థితులు, పంటలపై వాటి ప్రభావం, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై వ్యవసాయ అధికారులు రైతులకు వివరించారు. పంటల వైవిధ్యీకరణ ప్రాముఖ్యతను వివరిస్తూ, అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా తక్కువ నీటితో సాగు చేయగల పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు మరియు ఇతర ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. పంటల మార్పిడి ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. అలాగే పంట కోత అనంతరం మిగిలే పంట అవశేషాలను కాల్చడం వల్ల నేలలోని ప్రయోజనకరమైన సూక్ష్మజీవులు నశించడంతో పాటు నేల సారం తగ్గుతుందని, వాయు కాలుష్యం పెరుగుతుందని వివరించారు. పంట అవశేషాలను కాల్చకుండా సేంద్రియ ఎరువుల తయారీకి, నేలలో సేంద్రియ పదార్థాన్ని పెంపొందించేందుకు వినియోగించాలని రైతులకు సూచించారు. రైతులు నానో యూరియా వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని, ఎరువులను శాస్త్రీయ పద్ధతిలో వినియోగించాలని, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించాలని, నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే పద్ధతులను అనుసరించాలని అధికారులు సూచించారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో రైతులు ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు (ఆర్), మహబూబాబాద్ అజ్మీరా శ్రీనివాస్ గారు, మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ అబ్దుల్ మాలిక్, ఉద్యానవన అధికారి శాంతి ప్రియ గారు, వ్యవసాయ విస్తరణ అధికారి చందన, భూపతిపేట, వెంగంపేట గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, రైతులు, పాల్గొన్నారు.

# సోమ విట్టల్ విశ్రాంతి ఉపాధ్యాయుడి నీ పరామర్శించిన

## - టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి



**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 26 సంగారెడ్డి జిల్లా** నారాయణఖేడ్ మున్సిపాలిటీ టౌన్ లో శ్రీ సోమ విట్టల్ విశ్రాంతి ఉపాధ్యాయులు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న గౌరవ నారాయణఖేడ్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాపు మల్ శెట్టి వారితోపాటు సామిల్ సార్, టిఆర్ఎస్ నాయకులు మోహన్ నాయక్, సంగమేష్ చారి, గోవిందరావు ,శివరాజ్ తదితరులు

# సుప్రీంకోర్టు సీజేఐ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పట్లోళ్ల భావన

## ఇంజినీరింగ్‌లో జాతీయ స్థాయిలో రెండో ర్యాంక్.. నేరడిగుంట గ్రామానికి గర్వకారణం





**మన ప్రజావాణి ఆందోల్, అక్టోబర్ 26: జిల్లా ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం నేరడిగుంట గ్రామానికి చెందిన పట్లోళ్ల భావన ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. ముంబైలో జరిగిన ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్సిటీ వార్షికోత్సవ కార్యక్రమంలో భావన బెస్ట్ పెర్ఫార్మెన్స్ అవార్డును అందుకున్నారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉదయ్ ఉమేష్ లలిత్, తమిళనాడు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, యూనివర్సిటీ వ్యవస్థాపకుడు విశ్వనాథ్ కరద్ చేతుల మీదుగా ఆమె ఈ అవార్డును స్వీకరించారు. నేరడిగుంట గ్రామానికి చెందిన పట్లోళ్ల మహేశ్వరి, వైద్యనాథ్ (రాజు) దంపతుల కుమార్తె భావన ఎంఐటీ వరల్డ్ పీస్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుతూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించి అవార్డు అందుకోవడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఈ సందర్భంగా భావన తల్లిదండ్రులు మహేశ్వరి, రాజు పటేల్ విలేకరులతో మాట్లాడుతూ.. తమ కుమార్తె దేశవ్యాప్తంగా రెండో ర్యాంకు సాధించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. పిల్లలు ఉన్నత స్థానాలకు ఎదిగి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంలోనే వారి జీవితానికి సార్థకత లభిస్తుందని పేర్కొన్నారు. తమ కుమార్తె ఈ ఘనత సాధించడంలో అమ్మమ్మ చంద్రమ్మ, తాతయ్య నాగిశెట్టి ఆశీస్సులతో పాటు, తమ వెన్నంటే ఉంటూ ప్రోత్సహిస్తున్న నేరడిగుంట గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణ ఎంతో తోడ్పడ్డాయని వారు కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామస్థుల్లో హర్షాతిరేకాలునేరడిగుంట గ్రామానికి చెందిన మాలి పటేల్ కుటుంబంలో ఇంతటి ప్రతిష్ఠాత్మక అవార్డు రావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భావన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని, తద్వారా నేరడిగుంట గ్రామానికి ప్రపంచవ్యాప్తంగా పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన పట్లోళ్ల భావనకు మరోసారి హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు.

# బోరంచ గ్రామంలో సీసీ రోడ్డు, స్నానాల ఘాట్ ప్రారంభించిన

## ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**ప్రజా వాణి న్యూస్ అక్టోబర్ 26 సంగారెడ్డి జిల్లా** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని బోరంచ గ్రామంలో శ్రీ సంగమేశ్వర ఆలయం వద్ద నిర్మించిన సీసీ రోడ్డును, మాఘ అమావాస్య సందర్భంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన స్నాన ఘాట్‌ను నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఈరోజు ప్రారంభించారు. ముందుగ శ్రీ సంగమేశ్వర ఆలయం స్వామి వారి ప్రత్యేక పూజలు చేసి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది తరువాత సింగూర్ నీటిని ఎమ్మెల్యే పరిశీలించారఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...శ్రీ సంగమేశ్వర స్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతులు కల్పించడం ముఖ్యమని పేర్కొన్నారు. భక్తుల రాకపోకలకు సౌకర్యంగా ఉండేలా సీసీ రోడ్డు నిర్మాణం, పుణ్యస్నానాల కోసం ప్రత్యేక స్నాన ఘాట్ ఏర్పాటు చేయడం ద్వారా భక్తులకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, పట్లోళ్ల లోకేష్ రెడ్డి యువ నాయకులు, గ్రామ సర్పంచ్ బీరప్ప కురుమ, ఉప సర్పంచ్ కరీం,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బోరంచ గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com